# వీరయ్య కోరిక

–డా॥ ఆర్వే

వీరయ్యకు చాలా సంతోషంగా వుంది. చాలారోజుల తర్వాత తన కోరిక తీరబోతున్నందుకు మహదానందంగా ఉంది.

వీరయ్య తల్లిచాటు బిడ్డ లాంటి వాడు. ఉమ్మడి కుటుంబంలో తల్లీ తండ్రీ వృద్ధులవడంతో అన్నగారే సంసారానికి పెద్దగా వ్యవహరిస్తున్నాడు. వీరయ్యకు పొలంలో పని చెయ్యడం దినసరి కార్యక్రమం. తన అన్న రోజూ బస్సు ఎక్కడం దిగడం తనకు తెలుసు. పనేంటో తెలీదు. బీడీలు తాగడం వీరయ్య అలవాటు. జేబులో అగ్గిపెట్టె కదలినపుడు శబ్దం వస్తుంది. అందుకే సిజర్ లైటర్ సంపాదించాలని చాలారోజుల నుంచి కోరిక. లైటరయితే జేబులో శబ్దం రాదన్నది అతని నమ్మకం.

గోరంట్లలో 'సత్యహరిశ్చంద్ర' సినిమా వేయడంతో తన కోరిక నెరవేరబోతూంది. సినిమా చూడాలనే సాకుతో అన్న దగ్గర పర్మిషన్ సంపాదించాడు. గోరంట్ల చూసి కొన్ని సంవత్సరాలవుతోంది. బస్సు ప్రయాణం, టౌను చూడడం... సినిమా చూడడం... తన కోరిక తీరడం జరగబోయే సంతోషం.

స్నానం చేసి తెల్లటి వస్త్రాలు ధరించి టర్కీ తువ్వాలు భుజంమీద





"రేఖతో నీ ప్రేమాయాణం ఎంతవరకు వచ్చింది? అడిగాడు చలపతి, స్నేహితుడ్ని
"నేనేం చేస్తే తాను అదే చేసే స్థితికొచ్చింది" గొప్పగా చెప్పాడు జల్సారావు.
"ఓహో! అందుకేనా, ఆమెకూడా మరో ఇద్దరు బాయ్‌ఫ్రెండ్స్‌తో తిరుగుతోంది!" అని అర్థమైన వాడిలా తలూపాడు చలపతి.

కె.వి.రామదాస్, బరంపురం

వేసుకొని బయలుదేరాడు.

"ఒరేయ్! ఊరు_ తలనొప్పి మందు ఒక సీసా తేరా" తండ్రి అన్నాడు.

"చిన్నాన్నా_ క్రికెట్ బ్యాట్ తీసుకురా" అన్న కుమారుడి కోరిక.

"తెస్తాలే" అంటూ బయలుదేరాడు. మహా హుషారుగా బయలుదేరాడు. వంచె పెద్దదయి జీరాడుతుంటే పైకి కట్టాడు. తీవ్రమయిన ఎండలో నడచి వచ్చే వారందరినీ ఓవర్‌టేక్ చేసేస్తున్నాడు. గుంటిపల్లి నుంచి మూడు కిలోమీటర్ల దూరాన్ని కేవలం అర్ధ గంటలో నడిచి వానవోలు చేరాడు.

గారరుగు బస్టాండుకు చేరి తువ్వాలుతో చెమటను తుడుచుకుంటూ బండిపై బట్టలుంచుకున్న మదార్ సాబ్ వద్దకెళ్ళి "బస్సు వస్తుందాన్నా?" అని అడిగాడు వీరయ్య.

"గంగంపల్లికి పోయిందన్నాయింగ రావచ్చు" అన్నాడు మదారు సాబ్.

ఎండ తీవ్రతకు బట్టలు నిగ నిగలాడు తున్నాయి. "యావూరన్నా" అక్కడే వున్న పెయింటర్ ఆంజనేయుడు అడిగాడు. "గుంటిపల్లెన్నా... నర్సయ్య తమ్ముణ్ని" అన్నాడు వీరయ్య. "ఆఁ నర్సయ్య తమ్మునివా... మీ అన్నను చూసినా... నిన్ను చూడలేదులే" అన్నాడు వంచె కింది నిక్కరును నూనెలో పూర్తిగా తడిసినట్లున్న తలను చూస్తూ ఆంజనేయుడు.

"నేనెక్కువగా రాన్లేన్నా" అన్నాడు వీరయ్య.

"మీరు నూని ఆడిస్తారా... కొంటారా" తలవైపే చూస్తూ అన్నాడు ఆంజనేయుడు.

"మేము కొన మన్నా... ఆముదాలు పండిస్తాము అవి ఆడిస్తాము" అన్నాడు సంతోషంగా, గర్వంగా వీరయ్య.

ఎండ తీవ్రతకు చెమటతో పాటు తలలోంచి ముఖంపై చారలు కారుతున్న నూనెను చూసి "సరే...సరే" అన్నాడు ఆంజనేయుడు.

దూరంగా బస్సు వస్తున్న శబ్దం వినబడసాగింది. ఎండ తీవ్రతకు తాళలేక చావిడిలో, టీ అంగళ్ళలో, చెట్ల నీడన చేరిన ప్రయాణీకులందరూ రోడ్డున చేరనారంభించారు. "ఈ జనమంత పోవాలంటే రెండు బస్సులయిన చాలవు" ఎవరో అంటున్నారు.

"ఇంత మందిని చూసి బస్సు ఆపిన నాటికి" ఇంకెవరో అనుభవంగా అంటున్నారు.

బస్సు దూరంలో ఆగింది. ఎవరో ప్యాసింజర్లు దిగుతున్నట్లుంది. బస్సు కోసం కొందరు ఎదురెళ్ళుతున్నారు. అందరు దగ్గరగా రాగానే బస్సు కదలింది. చేతులు చాచారు. తువ్వాళ్ళు ఆడించారు. ఈలలు వేశారు. అయినా బస్సు ఆగలేదు. నిండు గర్భిణిలా వున్న బస్సు ఆగకుండా పోసాగింది. కొందరు వెనుకవైపు నిచ్చెన పట్టుకొని వేలాడుతున్నారు. కొందరు టాపుపైకి వెళ్తున్నారు.

ఊరిబయట టిక్కెట్లు కొట్టడానికి ఆపుతారని అందరూ బస్సు వెనకవైపు పరుగులాంటి నడకలతో బయలుదేరారు. వీరయ్య కూడా అందరితోపాటు పరుగు ప్రారంభించాడు. స్పీడుకు వంచె జారిపోతోంది. విధిలేక మొత్తం ఊడదీసి భుజంపై వేసుకొని డ్రాయరుతోనే పరుగు తీయసాగాడు.

అందరితో పాటు ఆయాస పడుతు బస్సు వద్దకు చేరాడు వీరయ్య.

బస్సుదిగి టిక్కెట్లు ఇస్తున్నాడు కండక్టరు. టైర్లు చెక్ చేసి టాపువైపు చూసి "ఇంతమంది ఎక్కితే టైర్లేంగాను... ఈ బస్సేంగాను" అన్నాడు డ్రైవర్.

"రైట్...రైట్" కండక్టర్ కూతతో కిందివారందరూ టాపుపైకి ఎక్కారు. బస్సు కదిలింది.

టాపు పైన కూరినట్లు కూర్చున్న జనంలో వీరయ్య కూర్చున్నాడు. అంత ఇరుకున కూడా వీరయ్య ఫ్రీగా కూర్చోగలిగాడు. చుట్టూ కూర్చున్న జనం వీరయ్యను చూస్తూ వెనక్కు నక్కుతున్నారు. కారణం వీరయ్య తలనూనె బట్టకు అవుతుందనే భయం!

బస్సు గోరంట్ల బస్టాండు చేరగానే అందరితో పాటు వీరయ్య దిగాడు. భుజంపై తువ్వాలు, వంచె వేసుకొని చుట్టూ చూస్తూ "అబ్బ ఎంత మార్పు యింది గోరంట్ల" అనుకుంటున్నాడు.

"యింగన్నా వంచె కట్టుకో సామీ!" అదే బస్సులో వచ్చిన ఆంజనేయుడు అన్నాడు... "ఊ... కట్టుకుంటా" అంటూ కొంత పక్కగా వెళ్ళి బాగా బిగించి కట్టాడు వంచె.

ఆ రోజు సంతరోజు కావడంతో జన రద్దీ ఎక్కువగా వుంది. ఓ టీ కొట్టు దగ్గరకు వెళ్ళాడు. అక్కడి బెంచీపై కూర్చోవాల్నా వద్దా అంటూ ఆలోచించసాగాడు. అప్పుడే అక్కడకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు "బైటు స్పెషల్ కాఫీ" అంటూ అక్కడే దినపత్రిక అందుకొని బెంచీపై కూర్చున్నారు. టీ వాడు ఇద్దరికి రెండు టీలు ఇచ్చాడు. వారు టీలు తాగి వెళ్ళారు. వీరయ్య మనస్సు కూడా ఉబలాట పడసాగింది. వెంటనే బెంచీపై కూర్చొని "బైటు స్పెషల్ టీ" అని దగ్గరున్న పేపరు అందుకొని చదువు రాకపోయినా బొమ్మలు చూడసాగాడు వీరయ్య.

టీ కొట్టు యజమాని రెండు టీలు తీసుకొని వీరయ్య వద్దకు వచ్చాడు. వీరయ్య ఒకటి అందుకున్నాడు "ఇదెవరికి?" అడిగాడు టీ అతను. "ఏమో నాకేంతెల్సు" టీ చప్పరిస్తూ పేపరు వైపు చూస్తూ అన్నాడు వీరయ్య.

"మరి రెండెందుకు చెప్పావు?" కొద్దిగా కోపంగా అడిగాడు టీ యజమాని జబ్బార్. "ఏందీ... నేను రెండు చెప్పానా.. నీ పుణ్యాన పది అన్లేదు" అన్నాడు వీరయ్య. "బైటు స్పెషల్ టీ అని చెప్పి ఇపుడు చెప్పలేదంటావే" అన్నాడు జబ్బారు. " ఆ మాట చెప్పింది నిజమే... అందుకే గదా తాగు తాండా.. నాకే మన్నా వద్దన్నానా" అన్నాడు ఖాళీగ్లాను కింద వుంచుతూ వీరయ్య. "అయితే ఇదీ తాగెయ్" అంటూ టీ గ్లాను బెంచ్‌పై వుంచి వెళ్ళాడు జబ్బారు.

"య్యో... నేనమన్నా మొరటోడను కొన్నావా ఒకటేసారి రెండు మూడు టీలు తాగేకి" అన్నాడు వీరయ్య. పక్కనే గమనిస్తున్న ఆసామి కలుగజేసుకొని "ఏమన్నా బైటు స్పెషల్ టీ చెబితే అతను రెండిచ్చాడా" అన్నాడు. "చూడన్నా బైటు పెనల్ టీ ఇమ్మంటే రెండిచ్చి తాగమంటాడు. ఇతని కేమన్నా బుద్ధుందా" అన్నాడు వీరయ్య. టీ యజమానిని చూసి కనుసైగ చేసిన ఆసామి "సరే లేన్నా అదీ తాగేసి ఒక టీ డబ్బులు రూపాయి ఇచ్చెయ్... ఇంకో రోజు నీలాంటి వారికి రెండేసి టీలు ఇయ్యకుండా వుంటాడు" అని సర్దిచెప్పాడు.

"కానీ లేన్నా... నువు చెప్పినావు తాగేస్తా... ఒక రూపాయే నేను ఇచ్చేది" అన్నాడు వీరయ్య.

"సరేలే... తాగన్నా... జబ్బార్ అన్న ఒక రూపాయే తీసుకో రెండు టీలుకు అడగద్దు" అన్నాడతను.

"సరే లేన్నా... నీ మాటన్నా వినాలిగా" అన్నాడు జబ్బారు అటుగా తిరిగి నవ్వుకున్నాడు. వీరయ్య టీ తాగివేసి "యిద్దో డబ్బు" అంటూ వంచి పైకెత్తి నిక్కరులోంచి డబ్బులు తీసి ఇచ్చాడు.

"అల్లా బచాయా" అంటూ డబ్బులు అందుకున్నాడు జబ్బార్. బయలుదేరాడు వీరయ్య.

బస్టాండులోని అంగళ్ళు చూస్తూ నడుస్తున్నాడు. అన్న కుమారుడు చెప్పిన మాట గుర్తొచ్చి ఓ దుకాణం దగ్గర కెళ్ళాడు. డబ్బులు కోసం వంచె పైకెత్తి నిక్కరులో చేయి పెట్టూ క్రికెట్‌బ్యాట్

"ఇదివ్వనా?" బ్యాట్ చూపిస్తూ అన్నాడు షాపువాడు వీరయ్యను ఎగా దిగా చూస్తూ.

"సిజర్ లైటుందా అన్నా" అడిగాడు వీరయ్య.

"అదిగో ఆ అంగళ్లో దొరుకుతుంది." అంటూ చూపాడు కొట్టు యజమాని. బ్యాట్ కొన్నాడు వీరయ్య.

అవతలి షాపుకెళ్లి అంగడి యజమాని రంగయ్యశెట్టిని సిజర్‌లైటు అడిగాడు. మూడు నాలుగు రకాల సిజర్ లైటర్స్ తీసి వాటి వ్యత్యాసాల గురించి చెప్పాడు. అన్నింటిని చూసి చూసి ఒకటి తీసుకున్నాడు. అది పెట్రోల్ లైటర్. ప్లాస్టిక్ ట్యూబుతో తయారు చేయబడింది. వెలిగించి చూశాడు. తృప్తి పడి డబ్బులు ఇచ్చి లైటర్‌ను జేబులో ఉంచుకొన్నాడు.

పేపరులో బొమ్మలను చూస్తూ నడుస్తున్నాడు.పేపరులో లీనమయిన వీరయ్య ఎదురుగా ఎవరు వచ్చినా.... ఏమి వచ్చినా గమనించేట్టు లేడు. ఓ బైక్ హారన్ కొట్టు కుంటూ వచ్చి వీరయ్య ముందు సడన్ బ్రేకుతో ఆగి వీరయ్య వైపు చూస్తూ "స్వామీ అంతగా పేపరు చూడాలనుకుంటే ఆ మాధవరాయుని గుడిలోకెళ్లి ప్రశాంతంగా చదువు. ఇలా రోడ్ల వెంబడి చదువుతూ పోతే రేపు యీ పేపరులో నీ గురించి వార్త వస్తుంది" అని బైక్ వ్యక్తి వెళ్లిపోయాడు.

బదులు మాట్లాడకుండా బయలుదేరాడు వీరయ్య. నీళ్ల కొలాయిల పైపు లీకయి రోడ్డంత నీళ్లు నిల్చుకున్నాయి. ఓ ప్రక్కగా నిల్చుని పేపరులోని రంగు బొమ్మలు చూస్తున్నాడు. అటుగా స్పీడుగా బస్సు వచ్చింది. "ఛస్" మంటూ రోడ్డు మీద బురద వీరయ్య తెల్ల వస్త్రాలను కరుచుకుపోయింది.

"ఛు.....ఛు..... ఈ బస్సు నాయాళ్లకు కండ్లు కనబడవు కావచ్చు" అంటూ టవెల్‌తో తుడుచుకుంటూ అక్కడి నుంచి కదిలాడు వీరయ్య.

చంద్రశేఖర్ థియేటర్ సినీ కాంప్లెక్స్ ఆవరణలోకి వెళ్లాడు వీరయ్య. పల్లెటూరి ఎద్దుల బండ్లతోను, వయస్సొయిన మనుమలతోను క్రిక్కిరిసినట్లుంది ఆవరణ.




## సెలవు విలువ!

సాధారణంగా ఉద్యోగులు సెలవు ఎప్పుడొస్తుందా అని ఎదురు చూడటంలో వింతేమీ లేదు. మనదేశంలో ఒక రోజు సెలవు విలువెంతో తెలుసా? 24 కోట్లు. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ప్రొబెషనర్లను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ఆర్థిక శాఖ సహాయమంత్రి ఈ విషయం ప్రకటించారు.

మూర్పూరి విజయలక్ష్మి

బుకింగ్ క్యూలు నిండిపోయాయి. బెల్ మ్రోగింది. "ఫస్ట్ క్లాస్ టికెట్లు తప్ప ఏవీ లేవు" ఎవరో అంటుండగా అందరూ ఫస్ట్‌క్లాస్ బుకింగ్ వేపు వెళుతున్నారు. ఆ క్యూలో వీరయ్య కూడా ఇరుక్కున్నాడు.

టికెట్ తీసుకొని వెళ్లాడు. థియేటర్ లోకి వెళ్లగానే స్క్రీన్ వేపు చూశాడు. వెనక్కు వచ్చి గేట్ మేన్‌తో "ఏమన్నా! ఆరు రూపాయలు పెట్టి టికెట్ కొంటే ఇంత దూరంలోనా కూర్చొనేది." అన్నాడు.

వీరయ్య వైపు ఎగాదిగా చూసి "అయితే నీవు ముందుకెళ్లు" అన్నాడు.

థియేటర్ జనాలతో నిండుకుపోయింది. సీట్లన్నీ ఫుల్ అయి మధ్యలో చిన్న చిన్న బెంచీలు వేస్తున్నారు. బెంచీలు, కుర్చీలు దాటుకుంటు ముందుకెళ్లాడు. చుట్టు కలయ జూశాడు. సీట్లన్నీ ఫుల్ అయినాయి. థియేటర్ సిబ్బంది చిన్న చిన్న బెంచీలు మధ్యలో వేస్తున్నారు. స్క్రీన్ ముందుకు వెళ్లి చూశాడు వీరయ్య. ఎక్కడా ఒక్క సీటు కూడా లేదు. ఈలలు అధికం అయ్యాయి. తలుపులన్నీ మూసుకున్నాయి. కటిక చీకటి, ఏమీ కనబడ్డం లేదు వీరయ్యకు.

ఓ వ్యక్తి లైటు వేసుకుంటు వచ్చి చోటు చూపించాడు వీరయ్యకు. వెళ్లి ఓ బెంచి మీద కూర్చున్నాడు. సినిమా ప్రారంభమయింది. తలపైకెత్తి చూస్తున్నాడు వీరయ్య. బొమ్మలు వికారంగా కనబడసాగాయి. దబ్బ ముక్కులు, వెడల్పాయిన ముఖాలు చూడ వీలు లేకుండా ఉంది. విధి లేక సినిమా మొత్తం జూశాడు. బయటకు వచ్చిన వీరయ్యకు మెడ నొప్పి అధికంగా ఉంది. నొప్పికి ఓ మాత్ర మింగాలి అనుకొన్నాడు. అప్పుడు మనస్సుకు స్ఫురించింది నాన్న మాట. వెంటనే ఓ బీడీ కొట్టుకువెళ్లి "అమరతాంజనం సీసా యీన్నా" అన్నాడు వీరయ్య.

"అది ఇక్కడ దొరకదు. వెళ్లి అక్కడి మందుల షాపులో అడుగు" అంటూ చూపాడు బీడీ కొట్టు వాడు. అక్కడికెళ్లి పంచె పైకెత్తి నిక్కరు జేబులో చేయి పెట్టి అడిగాడు. డబ్బు ఇచ్చి సీసా అందుకొన్నాడు వీరయ్య.

బస్టాండులోకి వానవేలు వెళ్లే బస్సు వచ్చింది. బెల్లం చుట్టూ ఈగల్లా బస్సు చుట్టూ సీట్ల కోసం మూగారు జనం. ఎట్టకేలకు బస్సులోపలికి చేరాడు వీరయ్య. అప్పటికే బస్‌లో జనం నిండిపోవటంతో సీటు దొరకలేదు వీరయ్యకు.

"ముందు కెళ్లండి... సర్దుకోండి" అరుస్తున్నాడు కండక్టర్. బస్‌లో జనం నిండిపోయారు. ఊపిరి ఆడినట్టు లేదు వీరయ్యకు. కాస్త ఊపిరి పీల్చుకున్నాడు వీరయ్య. మధ్యలో అక్కడక్కడ బస్ ఆగుతోంది. జనం ఎక్కుతున్నారు...... వత్తుకొస్తున్నారు. వీరయ్య జేబు చల్లగా అయింది. చూసుకోవడానికి కూడా వీలులేదు కొంత సేపటికి మరచిపోయాడు. టికెట్లు కొట్టడానికి గోరంట్ల బయట బస్ ఆపారు. కొందరు కిందకు దిగారు. కింద కొందరు బీడి సిగరెట్ అంటించి దమ్ము లాగుచున్నారు.

వీరయ్య వెళ్లి కండక్టర్ ముందున్న కడ్డీపై సీటు సంపాదించుకున్నాడు. "రైట్.....రైట్" అన్న కండక్టర్ కేకతో అందరూ బస్సులో దూరారు. బస్సు కదలింది. "పేపరు యిట్లీప్పా" అంటూ వీరయ్య చంకలోని పేపరు కండక్టరు అందుకున్నాడు. చూస్తున్నాడు వీరయ్య. కండక్టర్ చేతిలో నుంచి ఇంకో వ్యక్తి పేపరు అందుకున్నాడు. వీరయ్యకు తలనొప్పిగా ఉండడంతో, జేబులోని అమృతాంజనం సీసా తీశాడు. "ఏదీ నాయనా తలనొప్పి మందు కొంచెం ఇవ్వు" అంటు చేతిలోని సీసా అందుకున్నాడు ఓ వ్యక్తి. బదులు మాట్లాడలేదు. మందు తను పూసుకోనులేదు.

బస్సు వానవేలు మొదట స్టాండులో ఆగింది. చాలా మంది దిగిపోయారు. సంటివల్లి వారు కూడా అక్కడే దిగడంతో వీరయ్య దిగాలనుకున్నాడు. "సార్ నా పేపరు" అంటూ కండెక్టర్ని అడిగాడు. "అదిగో ఆయన దగ్గరుంది అంటూ చూశాడు. వెళ్లి "పేపరు ఇవ్వు" అనడిగాడు. "నీదేనా తీసుకో" అంటూ ఆయన పేపరిచ్చాడు మడచి.పేపరు అందుకొని ముందుకొచ్చి "తాత మందుసీసా" అన్నాడు వీరయ్య. "అదిగో నాయనా ఆయనకాడుంది ఇప్పించుకో" అన్నాడు మునలాయన. వెనక్కి వెళ్లి "తాత మందు సీసా" అన్నాడు వీరయ్య. "నీదేనా సామీ. ఇంద తీసుకో" అంటు సీసా ఇచ్చాడు. బస్ దిగాడు వీరయ్య. అందరితో పాటు ఊరికి బయలుదేరాడు.

వీరయ్య వెళ్లగానే అన్న కొడుకు "చిన్నాన్న పేపరు తెచ్చావా?" అన్నాడు. "ఆ తెచ్చాను ఇందా" అంటు ఇచ్చాడు. "ఏరా తలకాయ నొప్పి మందు తెస్తివా" తండ్రి అడగ్గానే "ఇందా తెచ్చినా" అంటూ సీసా తండ్రికి అందించాడు.

"చిన్నాన్నా ఏందిది నిన్నటి పేపరు తెచ్చావు.... అందులోను పూర్తి పేపరు లేదే సగమే ఉంది" అన్నాడు పిల్లవాడు.

"ఏందిరా ఈరా తలనొప్పి మందు తెమ్మంటే ఉత్తసీసా తెచ్చావు" అన్నాడు తండ్రి.

వీరయ్యకు ఏం చెప్పాలో తోచలేదు. బయటకు వెళ్లి తాను కోరి తెచ్చుకున్న లైటర్ తీశాడు. ప్లాస్టిక్ ట్యూబ్ పగిలిపోయి ఉంది.వెలిగించాడు.అది వెలగలేదు.అన్ని కొత్తవే కొన్నా ఇంటికొచ్చాక ఎందుకిలా అయినాయో తోచని వీరయ్య తలపట్టుకొని కూర్చున్నాడు.